# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

గురువారం

05.02.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి





## విలేకర్లు కావలెను

**సీనియర్ జర్నలిస్ట్**

**మానసాని కృష్ణా రెడ్డి**

**సంపాదకత్వం,సారథ్యంలో**

నీతిని వీడకుండా

నిజాన్ని కప్పిపుచ్చకుండా

ఉన్నది ఉన్నట్లుగా

5యేండ్లుగా

నిరాటకంగా వెలువడుతూ

రెండు తెలుగు రాష్ట్రాల్లో

అశేష పాఠాకాదరణ పొందిన

నిఖార్సయిన

తెలుగు డిజిటల్ దినపత్రిక

వాస్తవం మీడియాకు

ఖాళీల మేర విలేకర్లు కావలెను



వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

2025-12-27

https://www.vasthavam.com/

### అదుపులేని విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అనవసర శపథాలు

## సీఎం నోటి నుంచి ఆ మాటలా?

2

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొనసాగిస్తుండటం గమనార్హం. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే

కె.ఆర్ ఉన్నమాట

**వివరాలకు..**

**9618616110**

**8074124190**


# వాస్తవం

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

# సామాన్యులకు కండిషన్స్ అప్లై అవసరంలేకున్నా విద్యుత్ సప్లై

**వీధి దీపాల వెలుగులు ఏ365 డేస్ 24 అవర్స్**

**నిరంతర వెలుగులతో విద్యుత్తు వృధా**

**వాస్తవం : రాజేంద్రనగర్**

సామాన్యులు ఇల్లు కట్టుకోవాలన్నా ఇంటికి మీటరు తీసుకోవాలన్నా కొత్త కొత్త రూల్స్‌తో వినియోగదారులపై కండిషన్స్ అప్లై అవుతాయి. మరి అధికారుల నిర్లక్ష్యంతో 24 గంటలు వెలుగుతున్న వీధి దీపాలకు సప్లై అవుతున్న విద్యుత్ కు ఎలాంటి రూల్స్, కండిషన్స్ వర్తించవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసి ప్రజలకు అందించే సేవలలో ఎలాంటి అవకతవకలు, వృధా ఖర్చులు కాకూడదనే కొత్త కొత్త రూల్స్ని ప్రవేశపెడుతుంటారు. ప్రజల కోసం ఇంతగా ఆలోచించే అధికారులు సొంత శాఖలలో జరిగే నిర్లక్ష్యాన్ని గ్రహించలేకపోతున్నారా అని జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రేటర్ పరిధిలోని వీధి దీపాల బిల్లులను జిహెచ్ఎంసి చెల్లిస్తుంది. అంటే ప్రజలు కట్టె పన్నుల ద్వారానే బిల్లుల చెల్లింపు జరుగుతుంది. వృధాగ కరెంటు యూనిట్లకు అవుతున్న ఖర్చుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు అడుగుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజల డబ్బు చెల్లించడం ఎంతవరకు సబబని మండిపడు తున్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో వీధి దీపాల నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో వెలిగే దీపాలు ఆరవు, ఆరిపోయినవి వెలగవు అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయని బస్తీ వాసులు ఆరోపణలు చేస్తున్నారు. మరి కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు అమర జ్యోతుల లాగా రోజుకు 24 గంటలు యాదాది పొడవునా 365 రోజులు వెలుగుతూనే ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ తేజస్వి నగర్ కాలనీలో, లక్ష్మీగూడా లో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్న దృశ్యాలు యాదృచ్ఛికంగా దర్శనమిచ్చాయి. ఇందులో విశేషమేమిటంటే ఇదే స్పాట్ లో పగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలపై 2024 డిసెంబర్ 4న వాస్తవం దినపత్రికలో వీధిదీపాల వింతలు అనే శీర్షికన పరచురితమైంది. దాదాపుగా 14 నెలలు కావస్తున్నా ఏ ప్రజా ప్రతినిధి,ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఏళ్ల తరబడి పగలు కూడా వెలుగులు వెలగడంతో ఎన్ని లక్షల యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందో అర్థం చేసుకోవచ్చు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పగలే విద్యుత్ కాంతులతో వెలుగుతున్న కాలనీలు మరెన్నో ఉన్నాయి. అలాగే రాత్రి సమయాలలో చీకట్లు కమ్ముకొని వెలుగులు లేని వీధులు కూడా ఎన్నో ఉన్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్‌చేస్తున్నారు.


వీధి దీపాల వింతలు





# 8వ వార్డు అభివృద్ధే లక్ష్యం

**బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ శివకుమార్**

**గ్రామ దేవతల ఆలయాల పూర్తి,బొడ్రాయి పండుగ నిర్వహణకు హామీ**

**కాలనీలో మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన దృష్టి**

**స్మశానవాటిక, వైకుంఠ రథం ఏర్పాటుకు కృషి**

**ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**మహిళలు,యువత,నిరుపేద కుటుంబాలకు ప్రత్యేక భరోసా**

**హామీలన్నీ అమలు చేస్తానని భరోసా**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అభివృద్ధిని క్రమబద్ధంగా ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ శివకుమార్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..గ్రామ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామ దేవతల ఆలయాలను పూర్తి చేసి,గ్రామానికి సంబంధించిన బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహిస్తానని తెలిపారు. అలాగే కులదైవాల ఆలయాల నిర్మాణానికి పూర్తిస్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కాలనీలో నెలకొన్న మౌలిక సమస్యలపై స్పందించిన ఆయన, డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతులను క్రమంగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ వార్డులో స్మశానవాటిక లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి,ప్రత్యేక స్థలాన్ని గుర్తించి స్మశానవాటిక నిర్మాణం చేపడతానని, వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానని తెలిపారు.మల్లన్న సాగర్ ప్రభావితులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, మనకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ప్లాట్లు, ఇండ్ల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. సామాజిక బాధ్యతగా మహిళలు, నిరుపేద కుటుంబాలకు తోడ్పాటుగా, వార్డులోని ప్రతి ఇంట్లో ఆడపిల్ల జన్మిస్తే జన్మకానుకగా ప్రతి ఆడపిల్లకు రూ. 1,116 అందిస్తానని,అలాగే మరణించిన వ్యక్తి కుటుంబానికి తోడ్పాటుగా రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు.ఆరోగ్య,ఉపాధి రంగాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెబుతూ,ప్రతి రెండు నెలలకు ఒకసారి కాలనీలో ఉచిత వైద్య శిబిరాలు, కాలనీలోని నిరుద్యోగ యువత కోసం ప్రతినెలా జాబ్ మేళా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.మన కాలనీ అభివృద్ధి కోసం ముందుకొస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, చెప్పిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తాను 8వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని గుగులోత్ శివకుమార్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్, చిన్న కృష్టాపురం మాజీ సర్పంచ్ కే కనకయ్య, రాయవరం మాజీ సర్పంచ్ గణేష్, సీనియర్ నాయకులు గౌటి సంపత్, రిప్పల స్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము నరేష్ యాదవ్, నాగరాజు, బాబు, బిక్షపతి, అనిల్, నరేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

**జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల**

# ముందు ఆర్టీసీ బస్సు ఆపాలి



**వాస్తవం : జైపూర్**

మంచిర్యాల జిల్లా జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఆర్టీసీ బస్సు ఆపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల ఆర్టీసీ డిపో కార్యాలయంలో అసిస్టెంట్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ మాట్లాడుతూ.. జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కాలేజీలో 50 మంది అమ్మాయిలు చదువుకుంటున్నారు. కానీ కళాశాల ముందు ఆర్టీసీ బస్సు ఆపకపోవడంతో అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున అమ్మాయిల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కళాశాల ముందు బస్సు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని,ాణాఖ విద్యార్థి సంఘంగా కోరడం జరిగింది.దీనిపై స్పందించిన ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ శ్రీలత ఆర్టీసీ వారికి కళాశాల విద్యార్థుల యొక్క సమస్యను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ాణాఖ జిల్లా కోశాధికారి జి. సౌమ్య, అంజలి, అను తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# ఫిబ్రవరి 12న జరిగే
# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదంచేయండి




వాస్తవం : లక్ష్మణ్ చందా

ఫిబ్రవరి 12న జరిగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని.( టి యు సి ఐ ) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న.కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈరోజు లక్ష్మణ చందా మండల్ వద్యాల్ గ్రామంలో సమ్మె వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న.మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ లు 2026 ఫిబ్రవరి 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని,పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలి పారు.కేంద్ర బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కనీస వేతనాలు అమలు చేయాలనికాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారుప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ఆపాలని జరగబోయే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగన్న సాయన్న పోశెట్టి కిషన్ శంకర్ నారాయణ రాధా అంజలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాదు వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 135 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధి పొందిన లబ్ధిదారులు కేకే మహేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల తహసిల్దార్ సుజాత, మండల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : జైపూర్






2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలి.

## వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

బి ఆర్ ఎస్ అభ్యర్థి రాదండి మురళి

మంచిర్యాల:వాస్తవం :



మున్సిపాలిటీ పరిధి లోని 4వ వార్డులో నల్గొండ పోచమ్మవాడ, నడిగుడెం మారెమ్మ వాడ,పెద్దవాడ, బేతాళ వాడ ప్రాంతాలు ఏళ్ల తరబడి వసతులేక నలుగుతున్నాయి. మంచినీటి తీవ్ర కొరత,వెలగని వీధి లైట్లు,గుంతలతో రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ, అర్హులైన పేదలకు ఇండ్లు వచ్చే విధంగా పని చేస్తా నని హామీ ఇచ్చారు ఈ సమస్యలపై రాజీలేని పోరా టమే,తన రాజకీయ మార్గమని 4వ వార్డు అభ్యర్థి అయిన రాదండి మురళి స్పష్టం చేశారు.ప్రజా సమ స్యలపై నిరంతరం పోరాడుతూ,పేద ప్రజలకు ఎ ల్లవే ళలా అందుబాటులో ఉంటూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో తాను కీలక పాత్ర పోషిం చాననిఅదే ఉద్యమ స్ఫూర్తితో నేటి కీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా అని గుర్తు చేశారు.మాటల్లో కాదు పనితోనే రాజకీయాన్ని నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# సిరిసిల్ల, వేములవాడలో డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్,కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఈ నెల 11 న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ స్కూల్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం చేసుకున్న ప్లాన్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పరిశీలించారు. స్కూల్, కళాశాల ఆవరణల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని సి నా రె కళా మందిరాల్లో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.కౌంటింగ్ హాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. కళా మందిరం లోపల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కోసం ఎన్ని టేబుల్స్, అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థులకు కోసం చేస్తున్న ఏర్పాట్లను సందర్శించారు. వాహనాల పార్కింగ్, క్రమబద్ధమైన రాకపోకలు ఉండేలా



ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటు పై సూచనలు చేశారు.ఈ పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, తదితరులు ఉన్నారు.

# సర్పంచులపై వివక్ష రాజ్యాంగ విరుద్ధం



**అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి**
**సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య**

**వాస్తవం : మర్కూక్**

సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచులపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షతో వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగానికి విరుద్ధమని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య తీవ్రంగా విమర్శించారు. బుధవారం మర్కూక్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ అమీనా బేగంను కలిసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రోటోకాల్ పాటించడం లేదని, అధికారిక కార్యక్రమాలకు బీఆర్ఎస్ సర్పంచులకు సమాచారం అందించడం లేదని వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి రాజకీయ పార్టీలు అడ్డంకి కావద్దని, ప్రజలు ఎన్నుకున్న సర్పంచులను పక్కనపెట్టి పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి తీరని నష్టమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన నాయకుల ఆదేశాలతో కొంతమంది అధికారులు వ్యవహరిస్తూ, బీఆర్ఎస్ సర్పంచులను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం మారిందని ప్రజాప్రతినిధుల విలువ తగ్గదని ఎన్నికైన సర్పంచులందరికీ సమాన గౌరవం, సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ రంగు పులిమితే గ్రామాలే నష్టపోతాయని హెచ్చరించారు. అధికారులు రాజకీయ నాయకుల మెప్పు కోసం కాకుండా రాజ్యాంగాన్ని, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కవితా రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు రామా రాజు, రాణి మల్లేశం, శ్యామల ప్రవీణ్, సత్తమ్మ రమేష్, భవాని బాలకిషన్, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు ఉన్నారు.

# క్రీడలతోనే శారీరక ఉల్లాసం



**గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి..**
**మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య**

**మార్కుక్ : వాస్తవం**

క్రీడల ద్వారానే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తాయని, గ్రామీణ యువత క్రీడలనుజీవనంలో భాగంగా మలుచుకోవాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించనున్న మండల స్థాయి కేసీఆర్ కప్ క్రికెట్ క్రీడా పోటీలు జరిగే మైదానాన్ని ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలను గురువారం నుండి ప్రారంభమవుతున్నాయని ఈ పోటీలకు మండల వ్యాప్తంగా 17 క్రికెట్ జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయని, క్రీడాకారులు క్రమశిక్షణతో, నిబంధనలకు లోబడి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో నాయకత్వ లక్షణాలు, సమన్వయ భావన, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు మ్యాచ్ సమయానికి ముందే మైదానంలో హాజరు కావాలి. ఆటగాళ్లు తమ స్వంత క్రీడా సామగ్రితో పాటు గుర్తింపు వివరాలు తీసుకురావాలి. విజేతలకు బహుమతులతో పాటు భవిష్యత్తులో జిల్లా స్థాయి పోటీలకు అవకాశం కల్పించే దిశగా ప్రయత్నం చేస్తామని క్రీడలతో పాటు విద్యను సమానంగా కొనసాగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కవిత రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు రాంరాజు, బాల్ నర్సయ్య, రాణి మల్లేశం, శ్యామల ప్రవీణ్, సత్తమ్మ రమేష్, భవాని బాలకిషన్, ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్, వార్డు సభ్యులు శ్రీను, రాజు, నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ క్రీడాకారులు ఉన్నారు.

**ప్రజావాణి ఫిర్యాదుకు స్పందన**

## సంతోషంలో గ్రామ ప్రజలు



**వాస్తవం : జైపూర్**

నెన్నెల : సోమవారం రోజున కోణంపేట (పాటి), మన్నెగూడెం (బొగంపల్లి) ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు కలెక్టర్ కి చేసిన ఫిర్యాదు పై కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఐ=ఐూ కిషన్ గిరిజన గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గిరిజన గ్రామాలకు రోడ్డు మరియు కల్వర్ట్ మంజూరు, సీఎం గిరివికాస పథకం క్రింద మంజూరు అయిన బోర్లకు విద్యుత్ లైన్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీపీవో అబ్దుల్ హై, మన్నెగుడెం సర్పంచ్ మధుకర్, ఎపివో నరేష్, ఈసి స్వామి, టి.ఎ కళ్యాణ్, ఎఫ్.ఎ చీకటి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**పది విద్యార్థులకు సాక్షి మెటీరియల్ అందజేత**



**వాస్తవం : జగదేవపూర్**

పదో తరగతి విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేందుకు సాక్షి దినపత్రిక రూపొందించిన స్టడీ మెటీరియల్ ఎంతో దోహదపడుతుందని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సంధ్య అన్నారు. జగదేవపూర్ మండల పరిధి లోని తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం సాక్షి దినపత్రిక చూపుతున్న చొరవ మర్చిపోలేనిదని, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రత్యేక నిపుణులతో ఈ స్టడీ మెటీరియల్ రూపొందించారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ పరశురాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై**

## వేములవాడ ఏ ఎస్ పి సమీక్ష



**వాస్తవం : వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధవారం వేములవాడ ఏ ఎస్ పి రుత్విక్ సాయి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ ప్రదేశాల్లో పరిశీలించారు. అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయంలో శివరాత్రి జాతంఏర్పాట్లపై ఆలయ ఈవోని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఏ ఎస్ పి తోపాటుఆలయ ఈవో ఎల్ రమా దేవి, ఈఈ శ్రీ రాజేష్, వేములవాడ పట్టణ సీఐ శ్రీ వీరప్రసాద్, ఆలయానికి సంబంధించిన అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఏ ఎస్ పి రుత్విక్ సాయి అధికారులకు సూచించారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190




### సమాజంలోని ప్రతి వర్గానికి

# సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి

### కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : భూపాలపల్లి





సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం రేగొండ మహాత్మా జ్యోతి భా పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సామాజిక న్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్,మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవు తాయని తెలిపారు. ప్రతి పౌరుడు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయం పాటింపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ,సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్,తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు,డిసిఓ స్వప్న,ప్రిన్సిపాల్ అపర్ణ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేతన్ పల్లి మున్సిపాలిటీలో జోరందుకున్న ప్రచారాలు



17వ వార్డులో హోరాహోరీగా ప్రచారాలు ఊపందుకున్నాయి

వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్

కేతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 17 వార్డులో ఫిబ్రవరి 4వ తారీఖు రోజున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మోకానపల్లి లావణ్య రామకృష్ణ, బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చందనగిరి లావణ్య శ్రీనివాసులు, ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో వార్డు సభ్యులు అందరూ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున సహకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 17 వార్డ్ కి ఇంచార్జిగా వివరించిన తుంగపిండి రాజేష్,పిల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

### మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు షురూ

సకల సదుపాయాలు ఏర్పాట్లు





వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.శ్రీ భీమేశ్వర ఆలయం, అనుబంధ ఆలయాల్లో కలర్స్ షూ లైన్‌లో పరిశుభ్రత పనులు చేపట్టారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడంతో పాటు, పార్కింగ్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు, తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా టాయిలెట్స్, విద్యుత్ దీపాలు, అదనపు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు.వృద్ధులు, వికలాంగ భక్తులకు ఆలయంలోకి సులభంగా వెళ్లేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారు.ఆలయ పరిసరాల్లో వివిధ ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు మెరుగైన రీతిలో అందుబాటులోకి తెస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

# అందరికీ సమాన అవకాశాల కల్పన

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)





అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా తమ కార్యాలయంలోని అటెండర్ నుంచి అన్ని స్థాయిల అధికారులకు సమాన అవకాశాలు కల్పించాలని,అన్ని వర్గాల పేద,బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ఫలాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదివే అవకాశం వచ్చిన విద్యార్థులు మంచిగా అభ్యసించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత ఉద్యోగాలు, స్థానాల్లో స్థిరపడి తమ ప్రాంతంలోని వారికి ఆదర్శంగా నిలువాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాది యూనైటెడ్ బై యూనిక్యూ అనే నినాదంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని వైద్యశాలల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగ నిర్ధారణ జరిగితే ఉన్నత దవాఖానల్లో వైద్యం, మందులు అందిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ అంటూ వ్యాధి కాదని, వారిని చేరదీసి వైద్య సహాయం అందించాలని సూచించారు.అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాల్లో అన్ని వర్గాలతో ముందుకు వెళ్లాలనేది ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. క్యాన్సర్ పై డాక్టర్ హారిక వివరించారు. పొగాకు ఉత్పత్తులు, తినే.. మద్యం తాగేవారికే ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అలాగే రెడీమేడ్ ఫుడ్స్, ఎక్కువ ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. రోజు వారి ఆహారంలో కూరగాయలు,పండ్లు తీసుకోవాలని,నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. క్యాన్సర్ నిర్ధారణ, వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఎస్టీ సంక్షేమ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సీపీఓ శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాటు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : భూపాలపల్లి

కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు,పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడవట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. భద్రత, ట్రాఫిక్, మౌలిక సదుపాయాలపై సమీక్ష అనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్,పారిశుద్ధ్యం,త్రాగునీటి సదుపాయాలు,విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని



సూచించారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి ముమ్మరంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అందించాలన్నారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని జిల్లా కలెక్టర్,ఎస్పీ ముందుగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్,ఆర్ అండ్ బి ఈఈ రమేష్,ఆర్డబ్ల్యుఎస్ ఈ శ్వేత,పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు,ఆలయ ఈఓ మహేష్,తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల హనుమాన్ల శర్మ, సురేష్ శర్మల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, హోమం, అనంతరం శ్రీ మడేలేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా రజక సంఘం మహిళలు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.కళ్యాణ మహోత్సవంలో సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, చెన్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, శ్రీ లక్ష్మీ కేశవ పెరుమల్ల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పారిపెల్లి రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మహిళలు,విద్యార్థినిలు

# ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి

**సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు**

**విద్యాసంస్థల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో యాక్ట్, లైంగిక వేధింపులపై అవగాహన**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గభరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్ర పోక్సో,షీ టీమ్స్ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.జనవరి నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 2 ,4 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తులతో మరింత అప్ర





మత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పని చేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విద్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

# సాయి జెన్ శేఖర్ జన్మదిన వేడుకలు



వాస్తవం : ఉప్పల్

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ జన్మదిన వేడుకలు,నాచారం కార్పొరేటర్గా 10 సంవత్సరాలు డివిజన్ అభివృద్ధికి కృషి చేసినందుకుగాను, విఎన్ఆర్ గార్డెన్ లో ఘనంగా వేడుకను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి సాయి శేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,రాబోయే కాలంలో కూడా మీ అందరి ఆశీర్వాదం ఇలాగే ఉండాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్,చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వరరావు,కొత్త రామారావు,నియోజకవర్గంలోని పది డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పుర ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించిన పోలీసులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

బుధవారం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన దీటి నరసయ్య తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా,ఈ విషయమై పోలీస్ స్టేషన్‌ను సంప్రదించారు.పోలీసుల టెక్నికల్ సహాయంతో సెల్‌ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి,అక్కపల్లి శివారులో గుర్తించారు.బ్లూ కోట్ కానిస్టేబుల్ సాయి విహార్, హోంగార్డు శంకరులు అక్కడికి వెళ్లి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. ఫోన్ తిరిగి లభించడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



# 9వ వార్డుకు పరిష్కారం పెద్ది బాలకిషన్

**నిర్వాసితుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నేతగా పెద్ది బాలకిషన్**

**రెండేళ్ల పాలనలో ఆర్అండ్ఆర్ కాలనీలో అభివృద్ధి శూన్యం**

**ప్లాట్లు, ఇళ్లు, పరిహారాలు...**

**కాంగ్రెస్ పాలనలో అందని వైనం**

**గత పాలనలోనే నిర్వాసితులకు న్యాయం జరిగిందన్న ప్రజాభిప్రాయం**

**ఎద్ది బాలకిషన్ గెలుపే 9వ వార్డుకు భరోసా**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 9వ వార్డు వేములగట్టు నిర్వాసితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే పెద్ది బాలకిషన్‌ను గెలిపించుకోవడమే సరైన మార్గమని బుధవారం స్థానిక ప్రజలు స్పష్టంగా చేశారు. ఆర్అండ్ఆర్ కాలనీలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా పెద్ది బాలకిషన్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది బాలకిషన్ మాట్లాడుతూ... గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో వేములగట్టు గ్రామం, ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రతి సమస్య తనకు తెలుసని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్వాసితుల సమస్యలకు పరిష్కారాలు జరిగాయని, అప్పట్లోనే అభివృద్ధి కనిపించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. రెండేళ్లు పూర్తై మూడో సంవత్సరం నడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క నిర్వాసితుడికీ ప్లాట్లు, ఇళ్లు, పరిహారాలు అందలేదన్నారు. ఒంటరి మహిళలకు సంబంధించిన కోర్టు తీర్పులు కూడా అమలు కాకపోవడం నిర్వాసితులపై జరుగుతున్న అన్యాయానికి నిదర్శనమని చెప్పారు. నిర్వాసితుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తనను గెలిపిస్తే, కేసీఆర్, హరీష్ రావు నాయకత్వంలో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు పోరాడతానని పెద్ది బాలకిషన్ ప్రజలకు హామీ ఇచ్చారు. 9వ వార్డుకు నిజమైన ప్రతినిధిగా నిలబడతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్‌లోని 9వ వార్డుకు పెద్ది బాలకిషన్‌ను బిఆర్ఎస్ పార్టీ అధికారిక అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.



కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత దిగజారాయని ప్రజలే చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా కారు గుర్తుకు ఓటు వేసి పెద్ది బాలకిషన్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని 9వ వార్డు ప్రజలుబహిరంగంగా హామీ ఇస్తున్నారని తెలిపారు. వేములగట్టు, లింగరాజుపల్లి గ్రామాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుస్తున్న పెద్ది బాలకిషన్ గెలుపే 9వ వార్డుకు అభివృద్ధి దారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి బాలచందర్ గౌడ్, పురుతోషం రెడ్డి, పార్థం భిక్షపతి, నిరుడీ యాదగిరి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

---

### మల్లన్నసాగర్ డీ-13 కాల్వ ద్వారా

# నీళ్లు వదలాలని మంత్రి వివేక్‌కు వినతి

**రేపే అధికారులతో మాట్లాడి సాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మంత్రి**

**వాస్తవం : దౌల్తాబాద్**

యాసంగి సాగు పంటలను కాపాడేందుకు మల్లన్నసాగర్ నుంచి డీ--13 కాలువ ద్వారా చెరువులకు సాగునీరు విడుదల చేయాలని దొమ్మాట, గాజులపల్లి, సూరంపల్లి, జంగాపల్లి, అల్మాస్ పల్లి గ్రామాల సర్పంచ్‌లు, రైతులు కలిసి బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీరు లేక వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు ఎండిపోతున్నాయని మంత్రికి వివరించారు. మల్లన్నసాగర్ నుంచి డీ--13 కాలువ ద్వారా తమ తమ గ్రామాల చెరువుల్లోకి తక్షణమే నీరు ఇవ్వాలని విన్నవించారు. ఇప్పటికే చెరువులు, కుంటలు అడుగంటిపోవడంతో పాటు భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



తెలిపారు. రైతుల సమస్యను విన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు నీటి సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భరోసా కల్పించారు. మంత్రి ఇచ్చిన హామీతో రైతుల్లో కొంత ఆశాభావం వ్యక్తమైంది. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, రైతులు ఉన్నారు.

---

### ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి

# భూమి పూజ



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామంలో శివాజీ సేన బృందం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్, ఉపసర్పంచ్ గొట్ల ఎల్లయ్య, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు, గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

---

# రేపటి బీజేపీ ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయండి

**ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**దుబ్బాక : వాస్తవం**

దుబ్బాక మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యంగా 20 వార్డుల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం రేపు సాయంత్రం 5.00 గంటలకు దుబ్బాక పట్టణంలో స్థానిక" పోచమ్మ గుడి" వద్ద జరిగే "బిజెపి ఎన్నికల శంఖారావ సభ " ను విజయవంతం చేయగలని దుబ్బాక బీజేపీ అభ్యర్థులు కోరారు ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ,మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు హాజరవుతున్నందున 20 వార్డుల్లో బిజెపి శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయ గలని తెలిపారు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కార్ నుండి




తీసుకువచ్చే నిధులతో దుబ్బాక మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనుకుంటే బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను 20 వార్డుల్లో గెలిపించాలని కోరారు గత ఐదు సంవత్సరాలుగా సమస్యల వలయంగా ఉన్న దుబ్బాక మున్సిపాలిటీని, అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడంతో పాటు, అవినీతి లేని దుబ్బాక మున్సిపాలిటీ కావాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యమవుతుంది ని "దుబ్బాక మున్సిపాలిటీలో అవినీతి అంతం బిజెపి పంతం గా" నేడు 20 వార్డుల్లో బిజెపి విజయ ఢంకా మోగించబోతున్నదని అన్నారు.

# జలగం రామచంద్రన్ గౌడ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

**క్యాన్సర్ బాధితులకు నెలరోజుల నిత్యావసరాల పంపిణీ**

**వాస్తవం : తిరుమలగిరి**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచే కార్యక్రమం నిర్వహించారు. లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ జన్మదినం సందర్భంగా పలువురు క్యాన్సర్ బాధితులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గుండాల మురళీధర్ మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. బాధితులకు ధైర్యాన్ని నింపడంతో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా వారికి అండగా నిలవడం సంతోషకరమని పేర్కొన్నారు.



తన జన్మదినం వేళ సామాజిక బాధ్యతగా నిత్యావసరాలు అందించిన రామచంద్రన్ గౌడ్ ను క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేష్ నాయక్,ట్రెజరర్ బొడ్డు సుందర్,జలగం రామచంద్రన్ గౌడ్,ఇమ్మడి వెంకటేశ్వర్లు,మందడి పద్మా రెడ్డి, లక్ష్మణ్,సోమేశ్,కృష్ణమాచారి,చింతకింది మురళీధర్, బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**ఉప్పల్ సిఐటియు కార్యదర్శి జే వెంకన్న**

**వాస్తవం : ఉప్పల్**

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు ఉప్పల్ ఆఫీస్ యందు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఐఎన్ టి యుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి ,మౌలానా,సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న వెంకటేష్ పట్టాభి రామయ్య టియుసిఐ నాయకులు సదానందం,అఫ్జల్ ,బిఆర్ టి యు నాయకులు సయ్యద్ అలీ ఏఐటియుసి పరమేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ,కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 విబి జి- రామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు



ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉప్పల్ లోని కార్మికులు కర్షకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హక్కుల కోసం ఈ సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపుఇచ్చారు.

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి



**మూడవరోజు కొనసాగిన లా కళాశాల రిలే దీక్షలు**

**శిబిరాన్ని సందర్శించిన జీ యస్ పి రాష్ట్ర అధ్యక్షులు**

**పాయం సత్యనారాయణ**

**భద్రాచలం : వాస్తవం**

భద్రాచలం ఐటిడిఏ ధర్నా చౌక్ లో భద్రాచల కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని చేస్తున్న మూడవ రోజుకు చేరిన రిలే దీక్షా శిబిరాన్ని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ సందర్శించినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా మధ్యభారత్ లో న్యాయ కళాశాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో ట్రైబల్ ఇండియా1874 షెడ్యూల్డ్ జిల్లా చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ తో పాటు బీయు యమ్ యస్ యునాని విద్యను కూడా ఏజెన్సీ కళాశాలలో ప్రాథమిక విద్యగా బోధన ప్రారంభించాలని ఐటీడీఏ లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీ షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్ యాక్ట్ 1874 ప్రకారంగా ఆదిమ జాతుల ప్రాంతంలో అటవీ సంపద సహజ వనరులు అటవీ వనరులు పరిరక్షణ కొరకు ఒక సొసైటీ మద్రాస్ రెసిడెన్సి ఆయుర్వేదిక్ సొసైటీ ఏర్పాటు చేసి ఆ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ స్థలాల్లో వనమూలికలు నాటేందుకు సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము, అటవీ సంపద ఆదిమ జాతులకు ఉపయోగపడే విధంగా ప్రయోగాత్మకంగా చేపట్టే ప్రస్తుత కాలంలో రకరకాల జబ్బులతో ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై అధ్యయనం చేయు నిమిత్తం భద్రాచలం కేంద్రంగా మద్రాస్ ప్రెసిడెంట్ ఆయుర్వేదిక్ సొసైటీ పని చేయడానికి ప్రభుత్వం దృష్టి సారించాలని ఎంబిబిఎస్ బుమ్స్. యునాని లా కోర్సుల పట్ల కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము మూడవరోజు దీక్షకు మద్దతు తెలిపిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ పూర్తి మద్దతు తెలి పినారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సోందే వీరయ్య చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ వర ప్రసాద్ సున్నం సుబ్బయ్య పాల్గొన్నారు.

**మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్**

# ఘనంగా ప్రారంభం



**వాస్తవం : కాటారం**

కాటారం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాటారం మండల స్థాయి సీఎం కప్ కబడ్డీ, కోకో, వాలీబాల్ టోర్నమెంట్ల ప్రారంభోత్సవాన్ని ఎంఈఓ శ్రీదేవి, ఎంపీడీఓ అద్దూరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈఓ శ్రీదేవి వ్యవహరించగా,ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య,కాటారం సర్పంచ్ పంతకాని సడవలి,కాటారం ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ మాధవి, క్లస్టర్ ఇన్చార్జ్ గురుసింగ విజయలక్ష్మి, పీటీపిడీలు పాల్గొన్నారు. అదేవిధంగా టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవి, వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్‌కు బహుమతులు అందించిన దాతలుగా కుంభం రమేష్, సర్పంచ్ పంతకాని సడవలి నిలిచారు. కార్యక్రమంలో కాటారం పంచాయతీ సెక్రటరీ షకీర్ ఖాన్, వివిధ క్లస్టర్ల ఇన్చార్జీలు, పీటీపిడీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన సేవలు



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి గోదావరిఖని పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలకు గత కొంత కాలంగా కుడివైపు కడుపునొప్పి తో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా అన్ని రకాల పరీక్షలు చేసుకోగా ఇద్దరికీ గాల్ బ్లాడర్ లో స్టోన్ ఉంది అని నిర్ధారణ అయింది. వీరిద్దరికీ వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి అధునాతన పద్ధతి లో డా. అమర సింహా రెడ్డి,లాప్రోస్కోప్ సర్జన్‌తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్,డాక్టర్ రామం మరియు డాక్టర్ భవాని. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో అందుతున్న నవజాత శిశు కేంద్రం,2 డి ఎకో సేవలు,ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు,యూరాలజీ సేవలు,రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని,ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

**గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో కార్యక్రమం**
**డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మంజుల కీలక ప్రసంగాలు**
**స్త్రీలతో పాటు నోరు, గొంతు క్యాన్సర్లపై అవగాహన**
**జీవనశైలిలో మార్పులతోనే నివారణ సాధ్యం**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఓరల్ సర్జన్ డాక్టర్ ఎం. శ్రీధర్, గైనకాలజిస్ట్ డాక్టర్ మంజుల ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ రకాల క్యాన్సర్లపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ... గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, అండకోశ క్యాన్సర్‌తో పాటు ఇతర స్త్రీ సంబంధిత క్యాన్సర్లపై సమగ్రంగా వివరించారు. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే నివారణ సాధ్యమని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ ఎం. శ్రీధర్ మాట్లాడుతూ... నోరు, గొంతు క్యాన్సర్లకు దారితీసే కారణాలను వివరించారు. జీవన విధానంలో మార్పులు, సమతుల్యమైన పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని చెప్పారు. విద్యార్థినులు ఈ అవగాహన సమాచారాన్ని కుటుంబ సభ్యులు, సమాజానికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ఉమారాణి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ మహాలక్ష్మి, జంతుశాస్త్ర విభాగ సిబ్బంది పి. శ్రీలత, కే. దీపిక, అధ్యాపకులు వీరయ్య, రమణారెడ్డి, దేవదాస్, స్వర్ణతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారం

**పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి**

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 4వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మహేష్‌కు మద్దతుగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పులను ప్రజలకు గుర్తు చేశారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలు మర్చిపోలేదని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ హామీలతో కాలం గడుపుతోందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా మాటలతో మాత్రమే పాలన కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేయకూడదని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి మహేష్‌ను కౌన్సిలర్‌గా గెలిపించాలని, అప్పుడు మాత్రమే ప్రజల సమస్యలకు సరైన పరిష్కారం లభిస్తుందని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు అభ్యర్థి శ్యామ్,బిఆర్ఎస్ నాయకులు హరీష్,రాజేష్ కన్నా, మహేందర్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం ఏది

**అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**వాస్తవం : ఆందోల్**



కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో విఫల మైందని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రచారంలో పాల్గొన్న అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు స్థానం కల్పిస్తామని ఊక దంపుడు మాటలు చెబుతున్నప్పటికీ జోగిపేటలో మాత్రం మున్సిపల్ చైర్మన్ మాత్రం అగ్రవర్ణాలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన విమర్శించారు. 80% బీసీలు కలిగిన జోగిపేటలో ఐదు శాతం కలిగిన ఓసీలకు మున్సిపల్ చైర్మన్ కేటాయించడం బీసీల పట్ల ఎంత మక్కువ ఉందో తెలుస్తుంది అన్నారు. మైనారిటీలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నప్పటికీ వారికి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడంపై వారిపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది అన్నారు. జోగిపేట మున్సిపల్ లో మా సీట్లు వస్తే మాత్రం బీసీలకే చైర్మన్ పదవి కేటాయిస్తామని ఆయన తెలిపారు. మున్సిపల్ లో మా సీట్ల కేటాయింపులు అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించామన్నారు. ఇందులో పార్టీ ఇంచార్జ్ నరహరి రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నారాయణ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామా గౌడ్ సీనియర్ నాయకులు వీరభద్రరావు ఆయా మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ డిబి నాగభూషణం చాపల వెంకటేశం మైనార్టీ నాయకులు కాజా పాషా, దుర్గా రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మంత్రి సహకారంతో**

# 16 వాడు అభివృద్ధికి పాటుపడతా

**ఆ వాడు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శీను**



**వాస్తవం : అందోల్**

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో 16వ వార్డును అభివృద్ధి చేస్తానని 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శ్రీను తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ హయాంలోని ఇప్పటికే వాడులో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. మా హయంలో వాడు ప్రజల కోరిక మేరకు ఇప్పటికే రెండు బోర్లు వేసామని గెలిచిన వెంటనే ఇంకా అవసరమైన చోట బోర్లు వేస్తామని కాలనీవాసులకు ఏ సమస్య లేకుండా చేస్తామని పేర్కొన్నారు. ఈసారి వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే తప్పకుండా అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని ఆయన ఈ సందర్భంగా. ఆయన తెలియపరిచారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సత్యావరత్,సత్యం,రవి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆశీర్వదించి గెలిపిస్తే**

# మూడో వార్డును అభివృద్ధి చేస్తాం

**ఆ వార్డ్ బిజెపి అభ్యర్థి పులుగు గోపి**



**వాస్తవం : అందోల్**

మూడో వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వారికి అందుబాటులో ఉండి వాడు అభివృద్ధి పదంలో నడిపిస్తానని అందోల్ జోగిపేట మున్సిపల్ మూడవ వార్డు బిజెపి అభ్యర్థి పులుగు గోపాలరావు అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేసేనఅనంతరం మాట్లాడారు. మూడో వార్డులో అభివృద్ధి కుంటుపడిందని ఈసారి నన్ను గెలిపిస్తే మూడో వార్డును బొమ్మరిల్లు గా తయారు చేస్తానని ఆయన పేర్కొన్నారు. నేను స్థానికంగానే ఉండడం మూలంగా కాలనీలో ఏ సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.మున్సిపల్ పరిధిలో రెండుసార్లు కౌన్సిలర్‌గా గెలిచిన అనుభవం ఉన్నందున అభివృద్ధి బాటలు వేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# అదిగో మున్సిపాలిటీ ఇదిగో మున్సిపాలిటి

**కథకు ముగింపెప్పుడో..**
**రాష్ట్రమంతా ఎన్నికల పండుగ మందమర్రి మున్సిపాలిటీలో ఎన్నికలు లేక ఎండుగా.. సారు, నాయకుల మాయ మాటల గ్యారడిలో ప్రతిసారి బురిడీ కొడుతున్న మందమర్రి ప్రజా**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం జన సంఖ్యాప రంగా..40 ఏళ్ల క్రితం ఆనాటి ప్రభుత్వం మున్సిపాలిటీ గా అధికారికంగా అనుమతిచ్చారు. కానీ..1/70 యాక్టు ఉందని చెప్పి, కేవలం ఎస్సీ, ఎస్టీ వాళ్లకు రిజర్వ్ అయిన ఈ ప్రాంతంలో.. ఎస్సీ,ఎస్టీ వాళ్లే ప్రాతినిధ్యం వహించాలి, ఇతరులకు ఎలాంటి అవకాశం ఉండదు. పైగా.. ఈ కేసు సుప్రీంకోర్టులో సురక్షితం గా.. నడుస్తుంది. మందమర్రి మున్సిపాలిటీలో ఎలక్షన్లు నిర్వహించడం ససేమీరా.. కుదరదు , ఎస్టి వాళ్ల ప్రాంతంలో వారి ఉనికిని కోల్పోవడానికి వారు సిద్ధంగా లేరనేది తెలిసి కూడా.. అదిగో మున్సిపాలిటీ చేపిస్తాం .ఇదిగో మున్సిపాలిటీ చేపిస్తామంటూ.. మన నాయకులు కొంతమంది ధనికులు ఎస్టి వాళ్ళ భూములన్నీ తక్కువ ధరలకు కొంటూ.. భూ అక్రమములకు పాల్పడుతూ.. పెద్ద రాజకీయ నాయకుల ప్రోత్సబలంతో నిధులన్నీ ఊడ్చుకెళుతూ..ఇప్పటివరకు అధికారికంగా మున్సిపాలిటీ ఎలక్షన్లు నిర్వహించక, వార్డులలో ఉన్న ప్రజా సమస్యలు ప్రభుత్వ అధికారులకు ప్రజల తరపున విన్నవించడానికి ప్రజల చేత ఎన్నుకోబడ్డ కౌన్సిలర్లు లేక ,అభివృద్ధి మొత్తం కుంటుబడి మున్సిపాలిటీ మొత్తం అనాథగా మారింది.కేవలం పాలనంత రాజకీయ నాయకులు అదేవిధంగా మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహిస్తున్నారు.కేంద్రం, రాష్ట్రం నుండి గాని మున్సిపాలిటీ అభివృద్ధికై ..ప్రజా సంక్షేమానికి సంవత్సరానికి ఎంత నిధులు అందిస్తున్నారు . అందులోనుండి ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎంత నిల్వగా ఉంది. ప్రతి సంవత్సరం ప్రజల నుండి వసూలు చేస్తున్న ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, మార్కెట్ కూడళ్ళు, కాంట్రాక్టర్ల, వివిధ వేలం పాటలు, కాలం చెల్లిన వ్యాపార సముదాయాల నుండి వస్తున్న ఆదాయాలు ఎటు వెళ్తున్నాయి. ఇవి అన్ని అడిగే వారు లేరు, చెప్పేవారు లేరు, పాలనంత పాలకులు ,ప్రభుత్వ అధికారుల చేతుల్లో బందీగా మారి ,పట్టణ ప్రజలు అభివృద్ధికి దూరమై అనాధలుగా మారిన వైనం కనబడుతుంది. ఎలక్షన్లు వస్తున్న ప్రతిసారి మందమర్రి పట్టణ ప్రజల తీరని సమస్యను సాకుగా..చూపి,పలు పార్టీల ముఖ్య నాయకులు వస్తూ..అధికారికంగా మున్సిపాలిని చేపిస్తాం, మాకు ఓటేయండి– మాకు ఓటేయండి అంటూ.. ప్రగల్బాలు పలుకుతూ.. పట్టణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ,ప్రజల నమ్మకాలతో దాగుడుమూతల ఆటలాడుతున్నారు. నిజంగా.. ఈ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే .. పట్టణ ప్రజల చిరకాల వాంఛ ఏంటి ? దాన్ని ఎలా తీర్చాలి, ఆలోచన చేయలేకపోతున్నారు .కేవలం ఈ ప్రాంతాన్ని పరిపాలించాలి, ఇక్కడి నిధులన్నీ కొల్లగొట్టాలి అనే ఆలోచన తప్ప, ప్రజల కోసం పని చేసి ఒక గొప్ప నాయకుడిగా పేరు గడించాలనే ఆలోచనే లేదాయే.. నేటి నాయకులకు అంటున్నారు ఇక్కడి ప్రజలు, మందమర్రి పట్టణ ప్రజల మన్ననలు ఎలా పొందాలి, అనే దానిపై ఆలోచన చేసి, పట్టణ ప్రజలందరినీ ఏకం చేసి, ఎలా చేస్తే మున్సిపాలిటీ సిద్ధిస్తుందో.. దానికి తగిన ప్రణాళికలు ప్రారంభించి. ప్రజాబలమా.. ఆర్థిక బలమా.. సమకూర్చి,




అధికారికంగా మున్సిపాలిటీ సిద్ధించే విధంగా కృషిచేసి, పట్టణ ప్రజల మనసుల్లో.. వారి స్థానాన్ని పదికాలాల పాటు స్థిరంగా పొందుపరచుకోవాలంటూ.. అంతే కాకుండా.. ప్రజలలో ఉన్న ఒక అపోహ గత పాలనలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూములు పంచుతున్నారు. మధ్యలో నిలిపిన నిర్మాణాలైనా ..ఇంటిగ్రేటెడ్ మార్కెట్, తోళ్ల పరిశ్రమ ,ఫామ్ ఆయిల్ పరిశ్రమ, ప్రభుత్వ పార్కు పునః ప్రారంభం గావించి ,ఇక్కడి యువతకు ఉపాధి కల్పించడంలో ఈ పాలకులు ఫెయిల్యూర్ అవుతున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. దీనికి తోడు.. జీవనోపాధి లేక చరిత్ర పుటల నుండి చెరిగిపోతున్న మందమర్రి ఔన్నత్యాన్ని కాపాడాలని, పట్టణానికి చెందిన మేధావులు, విద్యావేత్తలు, పలు పార్టీల రాజకీయ నాయకులు ,యువకులు, మహిళలు, సబండ వర్గాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థి,చిన్నారిపై వీధి కుక్కల దాడి

**తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలింపు**

**వాస్తవం : దౌల్తాబాద్**

దౌల్తాబాద్ మండలంలో వీధి కుక్కల దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. కోనాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి, గోవిందాపూర్ గ్రామానికి చెందిన చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.స్థానికులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... కోనాపూర్ గ్రామానికి చెందిన మైలుగారి చంద్రయ్య కుమారుడు మనోజ్ (12 ) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు వెళ్లే బస్సు మిస్ కావడంతో గ్రామం నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యలో వీధి కుక్క దాడి చేయడంతో మనోజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.అదేవిధంగా గోవిందాపూర్ గ్రామానికి చెందిన ఉప్పల కృష్ణ కుమార్తె అద్విక (3) ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్క ఒక్కసారిగా దాడి చేయడంతో చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ టెక్నీషియన్ భాను ప్రకాష్, పైలట్ నర్సింలు సంఘటనా స్థలాలకు చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇద్దరినీ గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, దీంతో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.







## వేధిస్తున్న బాలుడిపై ఫోక్సో కేసు నమోదు

**వాస్తవం: చందుర్తి**

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలికకి అసభ్యకరమైన మెసేజ్ లు చేస్తూ, ఫోటోలు పంపించి ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడిపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం మైనర్ బాలుడిని బుధవారం జువెనైల్ బోర్డు ముందర సత్ప్రవర్తన గురించి ప్రవేశ పెట్టినట్లు చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు బుధవారం ప్రకటించారు. కథనం ప్రకారం మైనర్ బాలుడు తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి నుండి మైనర్ బాలిక ఇన్‌స్టాగ్రామ్ ఐ డి కి అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ, తనను ప్రేమించాలని లేదంటే మీ తల్లిదండ్రులకు నీ గురించి అసభ్యకరంగా చెప్తానంటూ బెదిరిస్తున్నడని దరఖాస్తు మేరకు మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎవరైనా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ అమ్మాయిలను వేధించినట్లు ఫిర్యాదు అందినచో వారిపై




కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ముగిసిన వేలాల జాతర వేలంపాట

వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలోని గట్టు మల్లన్న జాతరకు సంబంధించిన వేలం పాటను బుధవారం వారం రోజున మహాశివరాత్రి సందర్భంగా,తేదీ:- 15.02.2026 నుండి 18.02.2026 రోజులలో నిర్వహించనైయున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు సంబంధించి పార్కింగ్, బోల్ పేలాలు (మరమరాలు) విక్రయించుటకు బహిరంగ వేలం వేలాల సర్పంచి దేగ స్వప్న నగేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి వేలం పాటకు వివిధ గ్రామాల ప్రజలు హాజరై వేలంపాటలో పాల్గొన్నారు. పార్కింగ్ కొరకు వేలంపాట నిర్వహించగా మంతెన సతీష్ మొదటి బిడ్డర్ గా రూ.390116/-లకు వేలంపాటను దక్కించుకోవడం జరిగింది.బోల్ పేలాలు (మరమరాలు) కొరకు వేలంపాట నిర్వహించగా ప్యాగ చందు మొదటి బిడ్డర్ గా రూ.46000/-



లకు వేలంపాటను దక్కించుకోవడం జరిగింది.తేదీ:- 02.02.2026 రోజున కొబ్బరికాయల కొరకు నిర్వహించిన వేలంపాటలో ప్రభుత్వ కనీస మద్దతు ధర కన్నా ఎక్కువగా పాడిన జక్కం భాస్కర్రూ.400000/-లకు వేలంపాటను దక్కించుకోవడం జరిగింది.ఇట్టి వేలం పాటకు,సర్పంచ్ దేగ స్వప్న నగేష్, తహశీల్దార్ వనజ రెడ్డి,ఎంపీఓ శ్రీపతి బాపు రావు,ఎస్ ఐ రాజశేఖర్, ఉప సర్పంచ్ సుందిళ్ల రాయలింగు,ఆలయ ఈ ఓ బి.రమేష్,పంచాయతీ కార్యదర్శి ఎస్.రాకేష్,వార్డు సభ్యులు, వేలం పాటదారులు, గ్రామ ప్రజలు హాజరైనారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో బుధవారం మండలంలో నూతనంగా ఎన్నికైన లింగంపేట సర్పంచ్ కొక్కుల నరేష్,అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు, నూతనగా ఎన్నికైన వార్డు సభ్యులకు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు చిలకపెంటయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు కుల పెద్దలు సమక్షంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వర్గం కిరణ్,బాలకృష్ణ.వేముల శ్రీను, వెంగళ కృష్ణహరి,గాజుల సుధాకర్. వేముల శంకర్.డాక్టర్ సత్తన్న బండపల్లి మండల అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

---

## పదవీ విరమణ పొందిన అంగన్వాడి ఆయాలకు సన్మానం

ఘనంగా సన్మానించిన సిడిపిఓ చైతన్య

చర్ల : వాస్తవం

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ ఆయాలుగా, విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలు వెలకట్టలేమని ఐ సి డి ఎస్ సి డి పి ఓ చైతన్య అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన నలుగురు అంగన్వాడీ ఆయాలకు మండల పరిధిలోని మామిడిగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.నలుగురు ఆయాలను సీడీపీవో చైతన్య, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తొలి పాఠశాల అంగన్వాడీ కేంద్రమే అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్య అభ్యసించిన ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. ఐసీడీఎస్ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజల్లో అంగన్వాడీలు మంచి పేరు తీసుకువ



స్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప,అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది,ఆయాలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలి

**వంద శాతం ఫలితాలు రావాలి**

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**ప్రతి రోజు స్లిప్ టెస్ట్ పెట్టాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల హెచ్ఎంలు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డీఈఓ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోప్రభుత్వ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మొత్తం 4,405 మంది విద్యార్థులు చదువుతున్నారని, మార్చి 14 వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గత ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు..ఎందరు పాస్ అయ్యారు.ఎందరు ఫెయిల్ అయ్యారు.. దానికి కారణాలు ఏంటో అనే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన దశ అని అన్నారు. ఈ దశలో చిన్న నిర్లక్ష్యం కూడా విద్యార్థుల జీవితంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను పూర్తిగా అర్థం చేసుకుని అంకితభావంతో పని చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులను సామర్థ్యాల ఆధారంగా విభజించి, బలమైన విద్యార్థులు, సగటు విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రోజువారీగా అదనపు బోధన తరగతులు, రిమీడియల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. రేపటి నుంచి పరీక్షల వరకు రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షల వరకు నిరంతర శిక్షణ అందించాలని పేర్కొన్నారు.పరీక్షల భయాన్ని విద్యార్థుల నుంచి తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సాహకరంగా వ్యవహరించాలని అన్నారు.మోడల్ ప్రశ్నాపత్రాలు,గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలతో విద్యార్థులకు విస్తృతంగా అభ్యాసం చేయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని సమీక్షించి, మార్కుల్లో మెరుగుదల కనిపించని చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిరంతరం గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి విద్యార్థులను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థుల చదువు, ప్రగతి, లోపాలపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అందరి సహకారంతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు.జిల్లాలోని ప్రతి పాఠశాల ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని, అవసరమైన మార్గనిర్దేశనం అందించాలని ఆదేశించారు.పదో తరగతి



ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.బిప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలిలి జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర విద్యార్థులతో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి స్కూల్ లో ఎందరు విద్యార్థులు అర్హత కలిగి ఉన్నారో చూడాలని, వారికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు, బ్యాంక్ ఖాతాలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల నుంచి వచ్చేలా, ఆన్లైన్లో అప్లై చేసేలా ప్రతి స్కూల్ నుంచి ఒక ఉపాధ్యాయుడికి బాధ్యత అప్పగించి పనిని పూర్తి చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎంఈఓలు, డీసీఓలు, ప్రిన్సిపాల్ లు, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను రక్షించుకోవాలి

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ భూమి కేటాయించాలి**

**స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్**

**వాస్తవం : చందుర్తి**

సహజ సంపదలను కాపాడుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని, ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ మంజూరు కాగా చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు అధికారులు సర్వే నిర్వహించి హద్దులు చూపించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ కోరారు.చందుర్తి మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ కళ్యాణ మండపంలో బుధవారం గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దమనుషులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ భూములను రక్షించుకోవాలని,చందుర్తిలో 200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మా గ్రామంలోనే నిర్మించాలని తీర్మానించారు.వేములవాడ నియోజకవర్గం



లోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ చందుర్తి మండల కేంద్రానికి మంజూరు కాగా చందుర్తి మండల కేంద్రంలోని ప్రజలకు అనుకూలంగా ఉండేలా స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయింపు పై శుక్రవారం అంబేద్కర్ బస్టాండ్ నుండి తహసిల్దార్ల కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించే కార్యక్రమం ఉందని,ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్‌కోరారు.

# గుడి పేరు చెప్పి అభివృద్ధిని కుంటుపడేశారు

**వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి**

**సిరిసిల్ల పోలీసులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ తిప్పాపూర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ ... కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొస్తా ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా కాంగ్రెస్ వద్ద నిధులే లేవు...ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారు. ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలి.బీఆర్ఎస్ కారు పూర్తిగా రిపేరైంది...ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా బాగు చేయలేరు. అందుకే కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు. వేములవాడ తిప్పాపూర్ ఎన్నికల ప్రచార సభలో స్థానిక ఎమ్మెల్యే, పోలీసులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్..పోలీసులారా....ఎములాడ ఎమ్మెల్యే బీజేపీ కార్యకర్తలను బెదిరిస్తుంటే వంతపాడతారా? మా రిక్వెస్ట్ ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా పద్దతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా..మీ డీజీపీ, ఎస్పీనే ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది సిరిసిల్ల పోలీసులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక బీజేపీ నాయకులు, సిబ్బందిపై దాడి చేసిన సిరిసిల్ల సీఐ కృష్ణ





చేసిన ఓవరాక్షన్ పైనా కేంద్ర మంత్రి మండిపాటు తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి , జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు,బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న వార్డు కౌన్సిలర్ సభ్యులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షర జ్యోతి ఫౌండేషన్ ద్వారా

# పాఠశాల అభివృద్ధికి బెంచిల సహాయం



**వాస్తవం : మాడుగుల**

మాడుగుల మండలం పరిధిలోని కుబ్య తండా గ్రామ పంచాయతీ ప్రైమరీ స్కూల్ పిల్లలకు కుభ్యతండా సర్పంచ్ (దేవి దవరాజ్) యువ నాయకుడు అనిల్ నాయక్ తన ఫౌండేషన్ ద్వారా గ్రామపంచాయతీకి అభివృద్ధి పాఠశాల అభివృద్ధి చెందాలని పిల్లలకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో కూర్చోవడానికి ఇబ్బందిగా ఉందిఅని తెలుసుకొని కావున తన వంతు సహాయంగా 10 బెంచీలను మొత్తం దాదాపుగా 40000 రూపాయలు తనవంతు సహాయాన్ని పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంఈఓ సర్దార్ నాయక్ హెడ్మాస్టర్ స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ కుభ్యతండ మాజీ సర్పంచ్ వెంకట్రాం నాయక్ ధవరాజ్ బావోజీ తండా ప్రజలు పెద్దలు పిల్లలు పాల్గొనడం జరిగింది

**బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు**

# ఘన స్వాగతం పలికిన నాయకులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో కాటేదాన్ పార్టీ కార్యాలయం నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరారు. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## ఘన నివాళులర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెఆర్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బేగరి కళమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని షేక్పేట్ మహిళా ప్రెసిడెంట్ సంజోళ్ల అనిత ద్వారా తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి బేగరి కళమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించి,ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు,పాల్గొన్నారు.

**అన్నం మిగిలిందా**

# పారవేయకండి పంచిపెడదాం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలో బుధవారం ఒక కార్యక్రమం లో మిగిలిన ఆహార పదార్థాలను తీసుకొని వచ్చి రాజన్న ఆలయం వద్ద దాదాపు 200 మంది అన్నలుకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అంతే కాకుండా మీఇంట్లో గానీ, ఫంక్షన్ హాల్లో గాని, ఆహారం పదార్థాలు మిగిలితే పారవేయకండి పంచిపెడదాం ప్రతీ అన్నం మెతుకుపై ఎవరికి చెందాలో రాసిపెట్టి ఉంటుందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఇలాంటి శుభకార్యంలో అన్నం మిగిలితే సమాచారం అందిస్తే తక్షణం సేకరించి పేదలకు పంచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ సభ్యులు వొద్యాల వేణు, గజ్జెల శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పిస్సింటి హనుమాండ్లు, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, రాచకొండ నందయ్య, పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు

**ఎమ్మార్వో రాములు**

వాస్తవం : రాజేంద్రనగర్

విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్స హించేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు ప్రభుత్వం నిర్వ హిస్తుందని రాజేంద్రనగర్ మండల ఎమ్మార్వో బొమ్మ రాములు అన్నారు. ఈనెల 7వ తేదీన తాలూకా స్థాయి టోర్నమెంట్ తో పాటు క్రీడాకారుల ఎంపిక నేపథ్యంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో ఆయన సమావే శాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ మండల విద్యాశా ఖ అధికారి శంకర్ రాథోడ్, శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, జోనల్ ఇన్చార్జి కే. గంగ్యా నాయక్, జ్యోత్స్న, పుష్పలత తదితరులతో ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ...ఆన్లైన్లో దర



ఖాస్తు చేసుకున్న రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాల కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే ఆధార్ కార్డుతో రావాలని సూచించారు. ఈనెల 7వ తేదీన శివరాంపల్లి పాఠశాల గ్రౌండ్ లో ఉదయం తొమ్మిది గంటలకు రిపోర్ట్ చేయాలని విద్యార్థులకు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, బాలస్వామి రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర మార్కెట్ల సందర్శన

**చిత్తూరు,మధురై మామిడి మార్కెట్‌ను పరిశీలించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు**

**అత్యాధునిక విధానాలపై అధ్యయనం**

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఇతర ప్రాంతంలోని మార్కెటింగ్. విధానాలను అత్యాధునిక సౌ కర్యాలను అధ్యయనం చేయడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థా యి పర్యటన చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా బృం దం ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు మామిడి మార్కెట్,తమి ళనాడులోని మధురై స్టార్ ఫుట్ మార్కెట్‌ను సందర్శించి. మొదటగా చిత్తూరులోని వ్యవసాయ మార్కెట్‌ను సంద ర్శించిన పాలకవర్గ సభ్యులు. అక్కడ మామిడి క్రమ విక్రయాలు జరిగే తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసి యాలోనే అతిపెద్ద మామిడి మార్కెట్లో ఒకటిగా పేరొం దిన చిత్తూరులో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు పర్ఫిగ్ పరిశ్రమంలో ఉన్న అనుసంధానం పై అక్కడి అధికా రులతో చర్చించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అధికారులకు వినతి పత్రం అందజేసి అక్కడి పనితీరు ను ప్రశ్నించారు. అనంతరం. తమిళనాడులోని మధురై



స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్మార్ట్ ఫుట్ మార్కెట్ ను బృందం పరిశీలించింది. మధురై కార్పొరే షన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ మార్కెట్లో అత్యాధునిక ఈ మౌలిక సదుపాయాలు పరిశుభ్రత మరియు క్రమ బద్ధీకరించిన విక్రయ విధానాలను వారు శూన్యంగా పరిశీలించారు. పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఇతర రా ష్ట్రంలోని ఉత్తమ విధానాలని మన దగ్గర కూడా అమ లు చేసేందుకు ఈ అధ్యయన పర్యటన దోహదపడు తుందని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు కొమ్ము కరుణాకర్. కోలూరి చందు,కనకయ్య,రాజేశం,శ్రీనివాస్ చంద్రయ్య, కనకయ్య,గౌస్,సతీష్,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.










